# <u>పత్రికాప్రకటన</u>

ది 31-08-2019 శనివారం ఉదయం 10: 30 లకు గంటలకు ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయము రాజమండ్రి నందు బహిరంగ వేలం నిర్వహించ బడును. జప్తు చేయబడిన వాహనముల వివరములు (మోటారు సైకిళ్ళు, ఆటోలు, ఎల్.జి.వీ లు మరియు ఇతర వాహనములు )

1. ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయము రాజమండ్రి నందు 23 వాహనములు
2. రాజమండ్రి ఆర్టిసి బస్సుడిపోనందు 8 వాహనములు
3. కడియం పోలిస్ స్టేషన్ నందు 4 వాహనములు

బహిరంగ వేలం వేయుటకు శ్రీ యం.పురేంద్ర, ప్రాంతీయ రవాణాశాఖ అధికారి, రాజమహేంద్రవరం వారు నిర్ణయించిరి. **ఆసక్తిగల అభ్యర్ధులు ముందుగానే పైన తెలిపిన స్థలములో ఉన్న వాహనములను తనిఖీ చేసుకోవలసినదిగా కోరడమైనది.**

**<u>బహిరంగ వేలం ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయము రాజమండ్రి నందు నిర్వహించ బడును</u>**

వాహనములు ఎక్కడ ఉన్నవి, అక్కడే అదే కండిషన్ లో వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొనువారు ముందుగా వాహనములు తనిఖీ చేసుకొనవలెను తదుపరి ఈ కార్యాలయము నందు వేలం పాటలో పాల్గొనుటకు రూ.2,000/- లు డిపాజిట్ చేయవలెను. వేలం అయిన తరువాత కట్టిన డిపాజిట్ తిరిగి చెల్లించబడును. వేలం పాటలో పాల్గొను వ్యక్తి రూ. 200/- లు సర్వీస్ చార్జీ నిమిత్తము చెల్లించవలెను. సర్వీస్ చార్జీ తిరిగి ఇవ్వబడదు. వేలం పాటలో వాహనము పొందిన వ్యక్తి స్క్రాప్ వాహనములకు 18% వాడుకునే గల వాహనములకు 18% జి.ఎస్.టి. చెల్లించవలెను.

**''పాట దారుడు వేలం సొమ్మును 50% వెంటనే చెల్లించ వలెను.'' మిగిలిన 50% 48 గం: ల వ్యవదిలో చెల్లించనిచో వేలం రద్దు చేయబడును.**

కావున ఆసక్తిగల అభ్యర్ధులు వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము. వేలం పాటలో వాహనం పొందిన పాటదారుడు డిపాజిట్ మినహా మిగిలిన సొమ్మును, పాట మొత్తముపై కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ కి జి.ఎస్.టి. గా చెల్లించి వాహనము విడుదల పొందవలెను.

**"వేలంపాట తేదీని మార్చుటకు – వేలంపాటను రద్దు పరచుటకు,ప్రాంతీయ రవాణా అధికారి, రాజమహేంద్రవరం వారికి పూర్తి హక్కు కలదు"**

తదితర వివరముల కొరకు ప్రాంతీయ రవాణా అధికారి, రాజమహేంద్రవరం వారిని కార్యాలయపుపని దినములలో సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

**ప్రాంతీయ రవాణాశాఖ అధికారి,**
**రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా.**

కు,

1. డివిజనల్ పి.ఆర్.వో., ఆనం కళా కేంద్రం, రాజమహేంద్రవరం.
2. ప్రకటన నోటీసు బోర్డులో ఉంచడమైనది.
3. వివిధ దినపత్రికలలో ప్రచురణ నిమిత్తము జారీ చేయడమైనది.